

ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

## మంత్రి ఎర్రబెల్లి భారీ మెజార్టీతో గెలవాలని పూజలు

రాయపర్తి, అక్టోబర్ 30 : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవాలని మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలోని సన్నూరు వేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం ఆవరణలో బీఆర్‌ఎస్, సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గూబ ఎల్లయ్య, గొట్టం ప్రతాప్‌రెడ్డి, నకిరెడ్డి రాజిరెడ్డి,నాగపురి సోమయ్య, మల్లయ్య, యాకూబ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సామాజిక తనిఖీ బృంద సభ్యులతో సమన్వయ సమావేశం



మాట్లాడుతున్న ఎంపీడీవో చక్రాల సంతోష్‌కుమార్

పర్వతగిరి, అక్టోబర్ 30 : పర్వతగిరి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జీపీ కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందికి సామాజిక బృందం సభ్యులకు సమన్వయ సమావేశం ఎంపీడీవో చక్రాల సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. మంగళవారం నుంచి గ్రామాల్లో సామాజిక తనిఖీ బృందాలు తనిఖీలు చేయనున్నట్లు చెప్పారు. జీపీ కార్యదర్శులు క్షేత్ర సహాయకులు గ్రామాల్లో రికార్డులను సకాలంలో అప్పగించి సామాజిక తనిఖీ పారదర్శకంగా జరిగేలా సామాజిక తనిఖీ బృందాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో పాక శ్రీనివాస్, ఏపీవో సుశీల్‌కుమార్, ఎస్ ఆర్‌పీ నర్సయ్య, జీపీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ధరియాతండాలో బీఆర్‌ఎస్ నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

రాయపర్తి, అక్టోబర్ 30 : మండలంలోని దరయ తండాలో సోమవారం మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు నర్సింహానాయక్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. గ్రామపార్టీ అధ్యక్షుడిగా తేజవత్ గోవింద్, ఉపాధ్యక్షుడు భూక్యా యాకూబ్, ప్రధానకార్యదర్శిగా తేజవత్ రమేశ్, యూత్ అధ్యక్షుడిగా సంతోష్, బూత్ కన్వీనర్ సోమన్న, యూత్ ఉపాధ్యక్షుడిగా తేజవత్ సుధాకర్,కార్యదర్శి బావుసింగ్, సోషల్ మీడియా అధ్యక్షుడు నవీన్, కమిటీ సభ్యులుగా అంగోత్ అఖిల్, గౌతం, మోహన్, పూలమ్మ, సుగుణ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రంగు కుమార్, పూస మధు, మండల ఇన్‌చార్జి గుడిపుడి గోపాల్‌రావుతో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పశువులకు టీకాలు వేయించాలి

గీసుగొండ, అక్టోబర్ 30: జీవాలకు రోగాలు రాకుండా ముందస్తుగా ప్ర భుత్వం పీపీఆర్ టీకాలు వేస్తుందని జిల్లా వైద్యాధికారి బాలకృష్ణ తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం పీపీఆర్ టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, గొర్రెల కాపరులు జీవాలకు టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రమేశ్, సర్పంచ్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.



టీకాలు వేస్తున్న బాలకృష్ణ

# అరూరి రమేశ్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- 65 డివిజన్ ఇన్‌చార్జి కరుణాకర్
- ఇంటింటా ప్రచారం చేసిన నాయకులు, కార్యకర్తలు



వర్ధన్నపేట: ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

హసన్‌పర్తి, అక్టోబర్ 30 : ఎమ్మెల్యే అరూరి రమేశ్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని 65 డివిజన్ ఇన్‌చార్జి గోకె కరుణాకర్ అన్నారు. గ్రేటర్ 65 డివిజన్ పరిధిలో ని చింతగట్టు, ఎల్లాపూర్‌లో బీఆర్‌ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం గ్రామ అధ్యక్షుడు దోమల శ్రీనివాస్, యువరాజ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్‌చార్జి కరుణాకర్, కార్పొరేటర్ గుగులోత్ దివ్యరాణీరాజునాయక్ హాజరై మాట్లాడారు. వచ్చే ఎన్నిల్లో బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యం ప్రతి ఒక్కరూ పని చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఏరుకొండ శ్రీనివాస్, పాక్స్ వైస్ చైర్మన్ పాడి మల్లారెడ్డి, గ్రామ కోఆర్డినేటర్ నాగరాజు, పాక్స్ డైరెక్టర్ మెట్టు జానకి, రైతు కోఆర్డినేటర్ శంకర్, మహిళా అధ్యక్షురాలు శోభ, మహిళా డివిజన్ కార్యదర్శి నిర్మల, యూత్ అధ్యక్షుడు సురేశ్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, కుమారస్వామి, ఐలయ్య, కరుణాకర్, రాజయ్య, బాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**అరూరి గెలుపునకు సంపూర్ణ మద్దతు**

వర్ధన్నపేట : బీఆర్‌ఎస్ వర్ధన్నపేట అభ్యర్థి, ఎమ్మెల్యే అరూరి రమేశ్‌కు వచ్చే శాసనసభ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బీఎన్ రమేశ్‌కుమార్ మాదిగ ప్రకటించారు. వర్ధన్నపేటలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్న అరూరి రమేశ్‌ను వచ్చే ఎన్నికల్లో గెలిపించేందుకు మాదిగ రాజకీయ పోరాట సమితి, మహాజన పోరాట సమితి సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ తొమ్మిదన్నరేళ్లుగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు పేదలు, బడుగు, బలహీన వర్గాలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. మరోసారి కూడా ఇలాంటి నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కావాల్సినవసరం ఉందన్నారు. అలాగే ఎమ్మెల్యే అరూరి రమేశ్ కూడా నియోజకవర్గాన్ని సీఎం సహకారంతో ఎంతో అభివృద్ధి చేశాడన్నారు. అలాగే తెల్లరేషన్ కార్డుదారులకు రూ.5 లక్షల జీవితబీమా, అన్నపూర్ణ పథకం ద్వారా సన్నబియ్యం అందివ్వడం కూడా ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రైతులు, ప్రజాసంఘాలు, అన్ని వర్గాల ప్రజలు కూడా బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలిపి వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని రమేశ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు సమితి నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాస్‌మాదిగ, రాష్ట్ర నాయకులు బొక్కల వెంకటస్వామి, తాటికాయల చిరంజీవి, రామంచ సారంగపాణి, కుమార్, సంపత్, విల్సన్, కరుణాకర్, రత్నాకర్, దిలీప్, ప్రభాకర్ పాల్గొన్నారు.



హసన్‌పర్తి : మాట్లాడుతున్న 65 డివిజన్ ఇనచార్జి కరుణాకర్



వర్ధన్నపేట : మాట్లాడుతున్న నాయకులు

**డివిజన్‌లో బీఆర్‌ఎస్ విస్తృత ప్రచారం**

వర్ధన్నపేట, అక్టోబర్ 30 : బీఆర్‌ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్ గెలుపు కోరుతూ వర్ధన్నపేట పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్‌ఎస్ నాయకులు, డివిజన్ ఇన్‌చార్జిలు, కార్యకర్తలు సోమవారం విస్తృత ప్రచారం చేశారు. పట్టణంలోని 7వ వార్డులో మాజీ జడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి, 3వ డివిజన్‌లో డివిజన్ ఇన్‌చార్జి మైస రాము ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఇంటింటా వెళ్లి విస్తృతంగా ప్రచారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీగా ఉన్న వర్ధన్నపేటను ఎమ్మెల్యే అరూరి రమేశ్ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ను ఒప్పించి మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసినట్లు తెలిపారు. త్వరలో నిర్వహించనున్న శాసనసభ ఎన్నికల్లో మరోసారి అరూరి రమేశ్‌ను భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించినట్లయితే వర్ధన్నపట మరింత ప్రగతి సాధిస్తుందన్నారు. పార్టీ వెంకటేశ్వర్‌రావు, తిరుపతి సురేశ్, మనోహన్, బొంత కాంతం, సుధాకర్, ఎల్లయ్య, భాస్కర్, బాల్య రమేశ్, రాజు, మహబూబ్‌ఆలీ, శ్రీను పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

హసన్‌పర్తి, అక్టోబర్ 30 : మండలంలోని పెంబర్తి, మడిపల్లి, జయగిరిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీపీఎం ప్రకాశ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాలు లేకుండా ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు తమ బ్యాంక్ అకౌంట్, ఆధార్‌ను కమిటీ సభ్యులకు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం ప్రభాకర్, సీసీ అరుణ, జ్యోతి, కొనుగోలు కేంద్రం కమిటీ సభ్యులు లావణ్య, నవ్య, భారతి, మమత, ఆహల్య, శ్రీదేవి, కేతమ్మ, రేణుక రైతులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీపీఎం ప్రకాశ్

## ‘ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి’

సంగెం, అక్టోబర్ 30 : శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్ మాదిగ అన్నారు. మండలంలోని కాపులకనపర్తి గ్రామంలో సోమవారం మాదిగ విశ్వరూప మహాసభను పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నవంబర్ 18న హైదరాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభకు ప్రతి ఒక్క మాదిగ బిడ్డ అత్యధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. పసునూరి రమేశ్, విజయ్, వెంకటేశ్, ప్రణిత్, భరత్, వినయ్ పాల్గొన్నారు.

# కిట్స్‌లో ముగిసిన టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్..

హసన్‌పర్తి, అక్టోబర్ 30 : ఎర్రగట్టుగుట్ట సమీపంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలోని ఇండోర్ స్టేడియంలో వరంగల్ జిల్లా టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ 2023 పోటీలు సోమవారంతో ముగిశాయని కళాశాల ప్రిన్సిపల్, ప్రొఫెసర్ కే అశోక్‌రెడ్డి తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమానికి చీఫ్ ఇంజినీర్ (రిటైర్డ్) టీఎస్ జెన్‌కో, టేబుల్ టెన్నిస్ కోచ్ ఎస్ రమేశ్ హాజరై మాట్లాడారు. ఓడిపోవడం, గెలువడం ముఖ్యకాదని, క్రీడల్లో భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. టెబుల్ టెన్నిస్ ఆడడం ద్వారా మానసికోల్లాసం, ఫిట్‌నెస్ సాధించవచ్చన్నారు. ఈటోర్నమెంట్‌లో అండర్ 11నుంచి 19 వరకు బాలబాలికలు, బాలురు, మహిళలకు సింగిల్స్, డబుల్స్ ఆడారని పేర్కొన్నారు. రెండు రోజులు నిర్వహించిన ఈ పోటీలకు సుమారు 100 మంది క్రీడాకారులు హాజరైనట్లు సూచించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా డబ్ల్యూ డీటీటీఏ అధ్యక్షుడు ఆకారపు హరిశ్, ఉపాధ్యక్షుడు సునీల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌స్వామి, పీఆర్‌వో ప్రభాకరాచారి తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న కోచ్ రమేశ్